## క్లుప్తంగా

### గ్రామీణ రహదారులకు ప్రాధాన్యం

చిన్నశంకరంపేట(మెదక్): చందంపేట–సూరారం గ్రామాల మధ్య రహదారి నిర్మించాలనే ఆయా గ్రామాల ప్రజల కోరిక నేటితో నెరవేరనుందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. చందంపేట, కొర్విపల్లితండా బీటీ రోడ్డు పనులకు మంగళవారం ఆమె భూమిపూజ చేసి పనులు ప్రారంబించారు. . కార్యక్రమంలో సర్పంచ్‌లు పద్మ, శ్రీలత, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, బీఆర్‌ఎస్‌ మండల నాయకులు కుమార్‌గౌడ్, భాగారెడ్డి, స్వామిరాజ్, మల్లేశం, పీఏసీఎస్‌ చైర్మన్‌ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అవంచలో స్వచ్ఛతా హీ సేవ



అవంచలో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ, సర్పంచ్‌

నర్సాపూర్‌ రూరల్‌: మండలంలోని అవంచలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో పలుచోట్ల ఎంపీడీఓ మార్టిన్‌ లూథర్, గ్రామ సర్పంచ్‌ కరుణాకర్‌ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. గ్రామస్తులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మల్లేశ్, విజయ్, భిక్షపతి, డి. రామానాయుడు అగ్రికల్చర్‌ కోర్సు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎంపీపీ దాడిని నిరసిస్తూ..

మండల సమావేశం బహిష్కరించిన జర్నలిస్టులు

అల్లాదుర్గం(మెదక్‌): మాకు వ్యతిరేకంగా వార్తలు రాస్తావా అంటూ అల్లాదుర్గం ఎంపీపీ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌రెడ్డి ‘సాక్షి’ విలేకరిపై దాడి చేసినందుకు నిరసనగా మంగళవారం జరిగిన అల్లాదుర్గం మండల సర్వసభ్య సమావేశాన్ని మండల జర్నలిస్టులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. విలేకర్లపై దాడిని ప్రతీ ఒక్కరు ఖండించాలన్నారు. వాస్తవాలను రాసి ప్రజలకు సమాచారం అందిస్తున్న విలేకర్లపై బీఆర్‌ఎస్‌ నాయకులు దాడులకు దిగడం హేయమైన చర్య అన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు భూమయ్య, రాజు, కృష్ణ, రమేశ్, శేఖర్, రఘుపతి, నరేశ్, వెంకటేశ్‌ పాల్గొన్నారు.

### గడీల పాలన అంతం చేయాలి

పాపన్నపేట(మెదక్‌): గడీల పాలనను అంతం చేయడానికి ప్రతీ కాంగ్రెస్‌ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... సీఎం కేసీఆర్‌ నియంతలా ప్రవరిస్తోన్నడని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మనే మరిచి తన నైజం చాటుకున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ అభ్యర్థిని గెలిపించి బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పాలని కోరారు.

### మాణిక్‌రావు మృతి తీరనిలోటు



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌

రేగోడ్‌(మెదక్‌): మండలంలోని టి.లింగంపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు గుంతదొడ్డి మాణిక్‌రావు మృతి తీరని లోటని అందోల్‌ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌ అన్నారు. మాణిక్‌రావు అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని మంగళవారం వారి నివాసానికి వెళ్లి మానిక్‌రావు భౌతిక కాయానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ రాష్ట్ర నాయకులు, సౌత్‌ ఇండియా డిక్కీ వైస్‌ ప్రెసిడెంట్‌ చంటి రాహుల్‌ కిరణ్, వట్‌పల్లి మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ రజనీకాంత్, చైర్మన్‌ వీరారెడ్డి, మండల అధ్యక్షుడు బుచ్చయ్య, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

### బీజేవైఎం యువమోర్చా కార్యదర్శి పదవికి రాజీనామా

పాపన్నపేట(మెదక్‌): బీజేవైఎం యువ మోర్చా మండల శాఖ కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం యాదగిరి తెలిపారు. తనతో పాటు గ్రామ శాఖ నాయకులు కూడా రాజీనామా చేశారని చెప్పారు.

### దరఖాస్తుల ఆహ్వానం

చేగుంట(తూప్రాన్‌): ఫార్మర్‌ ప్రొడ్యూసర్‌ కంపెనీ అకౌంటెంట్‌ పోస్టులకు దరఖాస్తులు తీసుకుంటున్నట్లు ఎఫ్‌పీసీ చైర్మన్‌ సంతోష అన్నారు. చేగుంట ఐకేపీ కార్యాలయ పరిధిలో పనిచేయుటకు ఫా ర్మర్‌ ప్రొడ్యూసర్‌ కంపనీకి కంప్యూటర్‌ ఆపరేటర్‌తో పాటు అకౌంటెంట్‌ పోస్టులకోసం 30 లోగా ఐకేపీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు

# ఆధార్‌ ‘పరేషాన్‌’

కొడిపల్లిలో కేంద్రం లేక అవస్థలు



నర్సాపూర్‌లోని ఆధార్‌ సెంటరు వద్ద నిరీక్షిస్తున్న ప్రజలు

నర్సాపూర్‌: ఆధార్‌ కార్డుకు మొబైల్‌ నంబరు లింక్‌ చేయడం, బయో మెట్రిక్‌ నమోదు చేయించుకునేందుకు ప్రజలు పరేషాన్‌ అవుతున్నారు. నర్సాపూర్‌ రెవెన్యూ డివిజన్‌ పరిధిలో కౌడిపల్లిలో ఆధార్‌ సేవా కేంద్రం లేకపోవడం, శివ్వంపేట మండల కేంద్రంలో ఉన్నా సరిగా పనిచేయడంలేదు. మూడు మండలాల ప్రజలకు నర్సాపూర్‌లోని ఆధార్‌ సేవా కేంద్రమే దిక్కు. నమోదు సక్రమంగా సాగకపోవడంతో ప్రజలు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. అక్కడి సిబ్బంది రోజుకు 150 మందికి మాత్రమే టోకెన్లు ఇస్తుంటారు. టోకెన్ల కోసం ఆయా గ్రామాల నుంచి ప్రజలు ఉదయం ఆరు గంటలకే వచ్చి క్యూ కడతారు. టోకెన్‌ తీసుకున్నాక గంటల తరబడి నిరీక్షిస్తుంటారు. ఒకవేళ టోకెన్‌ దొరకకపోతే మళ్లీ తరువాత రోజు రావాల్సిందే. కాని సిబ్బంది నిర్లక్ష్యంతో పని సక్రమంగా జరగడం లేదని పలువురు వాపోతున్నారు. రోజుల తరబడి ఆధార్‌ సెంటరు చుట్టూ తిరుగుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంటరు వద్ద కనీస వసతులు కూడా లేవని, సెంటరు బయట కల్వర్టు పైనా.. చెట్ల కింద కూర్చుని గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని వాపోయారు. కనీస సౌకర్యాలు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని పలువురు మహిళలు, వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే శివ్వంపేటలోని ఆధార్‌ సేవా కేంద్రం సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని కోరారు. కౌడిపల్లి మండలంలో మరో ఆధార్‌ సేవా కేంద్రం ఏర్పాటు చేయాలని ఆ మండల ప్రజలు కోరుతున్నారు. కౌడిపల్లి నుంచి నర్సాపూర్‌ రావడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

### మూడు రోజులుగా తిరుగుతున్న..



మేము మూడు రోజుల నుంచి తిరుగుతున్నాం. మొదటి రోజు ఏ పనీ జరగులేదు. తన చిన్న కొడుకు రాజేశ్‌ బయో మెట్రిక్‌ పనులు సోమవారం పూర్తవగా మంగళవారం పెద్ద కొడుకు లోకేష్‌ బయో మెట్రిక్‌ కోసం వచ్చాం. శివ్వంపేటలో సెంటరు పని చేయకపోవడంతో నర్సాపూర్‌ రావాల్సి వచ్చింది. పొలం ఇలా పనులు వదులుకుని తిరగాల్సి వస్తోంది. అందుబాటులో సెంటర్లు పెడితే బాగుంటుంది.

– రాములునాయక్, చండి పంచాయతీ, శివ్వంపేట

### రోజుకు 150 మంది నంబర్లు నమోదు చేస్తున్నాం

రోజుకు 150 మందికి సంబదించిన మొబైల్‌ నంబర్లు, బయో మెట్రిక్‌ నమోదు చేసే అవకాశం ఉంటుందని అంత మేరకు పనులు చేపడుతున్నాం. ఒకే సారి ఎక్కువ మంది రావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నిబంధనల మేరకు పనులు చేపడుతున్నాం.

– పూర్ణచందర్‌రెడ్డి, నిర్వాహకుడు

### పరిశీలించి చర్యలు తీసుకుంటా..



నర్సాపూర్, శివ్వంపేటలలోని ఆధార్‌ సేవా కేంద్రాలకు తహసీల్దార్లను పంపించి సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటాం. కొత్త సెంటర్లు ఏర్పాటుచేసే అవకాశం లేనందున అవకాశం ఉన్నప్పుడు కౌడిపల్లిలో సెంటరు ఏర్పాటు చేస్తాం. అధిక చార్జీలు వసూలు చేస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాసులు, ఆర్డీవో

# శిథిల భవనంలోనే విద్యాబోధన

- నిధులు మంజూరైనా.. పనులు చేయడం లేదు
- మండల సమావేశంలో సభ్యుల ఆవేదన



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి రాజేశ్‌

అల్లాదుర్గం(మెదక్‌): మన ఊరు – మన బడి పథకం కింద నిధులు మంజూరైనా.. పనులు జరగడం లేదని, శిథిల భవనంలోనే విద్యాబోధన జరుగుతుందని అల్లాదుర్గం మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడిపెద్దాపూర్‌ ఎంపీటీసీ విఠల్‌రెడ్డి మాట్లాడుతూ.. గడిపెద్దాపూర్‌ జెడ్పీ పాఠశాల శిథిల భవనంలోనే కొనసాగుతుందన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ.. ఈ పాఠశాల నిర్మాణానికి మన ఊరు – మన బడి కింద రూ.కోటి మంజూరయ్యాయని, టెండర్లు వేసినా ఎవరు ముందుకు రావడం లేదన్నారు. పనులు చేసేందుకు ఎవరైన ముందుకు రావాలన్నారు. నడిమితండా సర్పంచ్‌ రంజిత్‌ మాట్లాడుతూ.. ప్రభుత్వం రుణమాఫీ డబ్బులు అకౌంట్‌లో వేసిన రుణ మాఫీ కావడం లేదన్నారు. ఏఓ రాజేశ్‌ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల మేరకు బ్యాంకు అకౌంట్‌లోనే రుణమాఫీ డబ్బులు వేస్తారని చెప్పారు. దక్షణమధ్య రైల్వే బోర్డు మెంబర్‌ కాశీనాథ్, తహసీల్దార్‌ సతీశ్, ఎంపీడీఓ శంకర్, ఎంఈఓ బుచ్చానాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎంపిక చేస్తాం



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శశిప్రభ

చిలప్‌చెడ్‌(నర్సాపూర్‌): మండలంలో దళితబంధు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తామని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. మంగళవారం మండల కేంద్రం చిలప్‌చెడ్‌తో పాటు, చిట్కుల్, గౌతాపూర్, చండూర్, శీలాంపల్లి, సోమక్కపేట్‌ గ్రామాల్లో దళితబంధు లబ్ధిదారుల ఎంపికపై గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభలకు సర్పంచ్‌లు, ప్రత్యేక అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శశిప్రభ మాట్లాడుతూ.. మండలంలో 1042 దళిత కుటుంబాలు ఉండగా, 81 యూనిట్లు మంజూరు అయ్యాయన్నారు. చిట్కుల్‌ గ్రామానికి అత్యధికంగా 13 యూనిట్లు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లక్ష్మీదుర్గారెడ్డి, గోపాల్‌రెడ్డి, స్వరూప విఠల్, కవితారెడ్డి, ఎస్‌ఐ షేక్‌ మహబూబ్, ఎంపీఓ రమేశ్, ఏపీఓ శ్యాంకుమార్, ఏపీఎం ప్రేమలత, కార్యదర్శులు కృష్ణ, తిరుపతి, దుర్గ, జితేందర్, భూమేశ్‌ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాడాలి



రామాయంపేట(మెదక్‌): ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్‌): మండలంలోని వెల్మకన్నలో గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మంగళవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహదాత సతీశ్‌ను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా, సర్పంచ్‌ రాజేందర్, రజక సంఘం మండల, గ్రామ అధ్యక్షుడు రాములు, భిక్షపతి, పీఏసీఎస్‌ వైస్‌ చైర్మన్‌ చిన్నంరెడ్డి, జిల్లా కోఆప్షన్‌ మన్సూర్, నాయకులు నరహరి, రాజు, కాంతారావు, కృష్ణాగౌడ్, నర్సింగారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్‌): అన్ని గ్రామాల్లో పథకాలన్నీ సక్రమంగా అమలవుతున్నాయని ఎమ్మెల్యే పద్మాదేవెందర్‌రెడ్డి అన్నారు. నార్సింగి మండలంలోని సంఖాపూర్‌లో మంగళవారం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నార్సింగి ఎంపీపీ సబిత, జెడ్పీటీసీలు కృష్ణారెడ్డి, రాజు, వైస్‌ ఎంపీపీ సుజాత, సర్పంచ్‌లు సుజాత, మల్లేశం, అశోక్, ఎంపీటీసీ సత్యనారాయణ, మదూర్‌ పీఏసీఎస్‌ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



కౌడిపల్లి(నర్సాపూర్‌): ఐలమ్మ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



తూప్రాన్‌లో ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

### ఐలమ్మకు ఘన నివాళి

జిల్లా వ్యాప్తంగా మంగళవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల రజక సంఘాల నాయకులుపాల్గొన్నారు.



పాపన్నపేటలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



వెల్దుర్తిలో చిత్రపటానికి ఐలమ్మ నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

### ముదిరాజ్‌ భవనానికి అదనపు నిధులు

నర్సాపూర్‌ రూరల్‌: మండలంలోని గొల్లపల్లిలో అసంపూర్తిగా ఉన్న ముదిరాజ్‌ భవనానికి అదనపు నిధులు మంజూరు చేస్తానని నర్సాపూర్‌ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి గ్రామస్తులకు మంగళవారం హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌ కృష్ణ, ముదిరాజ్‌ సంఘం నాయకులు పాల్గొన్నారు.

### శాంతియుతంగా నిమజ్జనం చేయండి

పీస్‌ కమిటీ సమావేశంలో డీఎస్పీ ఫణీంద్ర



మండపాలను పరిశీలిస్తున్న డీఎస్పీ

మెదక్‌ మున్సిపాలిటీ: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జన ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మెదక్‌ డీఎస్పీ ఫణీంద్ర అన్నారు. మంగళవారం మెదక్‌ పట్టణ పోలీస్‌ స్టేషన్‌ ప్రాంగణంలో ఉత్సవ కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం మెదక్‌ పట్టణంలో పర్యటించి పలు వినాయక మండపాలను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ చంద్రపాల్, పట్టణ సీఐ, ఎస్‌ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

### అండగా ఉంటాం

శివ్వంపేట(నర్సాపూర్‌): మండలంలోని చండి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్‌ నాయకుడు అనీల్‌ప్రసాద్‌రెడ్డిని మంగళవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ ఉమా, బీఆర్‌ఎస్‌ నాయకులు ఉన్నారు.

# మత్స్యకారుల అభ్యున్నతికి కృషి



మత్స్యకారులకు చేప పిల్లలను అందిస్తున్న రజిత

కొల్చారం(నర్సాపూర్‌): మత్స్యకారుల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ మంజుల అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మత్స్యశాఖ అసిస్టెంట్‌ డైరెక్టర్‌ రజితతో కలిసి 15 గ్రామ పంచాయతీలకు రాష్ట్రం మత్స్యశాఖ ద్వారా ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ చెన్నయ్య, మెదక్‌ మార్కెటింగ్‌ కమిటీ మాజీ డైరెక్టర్‌ రాజాగౌడ్, కృష్ణగౌడ్, మత్స్యకారులు పాల్గొన్నారు. మండలంలోని పైతర గ్రామ ముదిరాజ్‌ సంఘం నాయకులు జిల్లా మత్స్య సహకార సంఘం సౌజన్యంతో గ్రామం శివారులోని పటేల్‌ చెరువులో 1.96 లక్షల చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో సర్పంచ్‌ సంతోష, ఎంపీటీసీ ఎల్లయ్య, గ్రామ ముదిరాజ్‌ సంఘం అధ్యక్షుడు సత్తయ్య, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి మల్లేశం, సంఘం నాయకులు మల్లేశం, చంద్రయ్య, దుర్గయ్య ఉన్నారు.

# వినాయకుడికి పూజలు.. లడ్డూ వేలం



శివ్వంపేట(నర్సాపూర్‌): గూడూర్‌ మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



కౌడిపల్లి(నర్సాపూర్‌): వెంకట్రావ్‌పేటలో జరిగిన వేలంలో లడ్డూను పొందిన భక్తులు



పెద్దశంకరంపేట(మెదక్‌): ఉత్తులూర్‌లో శ్రీరామ యూత్‌ ఆధ్వర్యంలో..



మెదక్‌ మున్సిపాలిటీ: పూజలు నిర్వహిస్తున్న భక్తులు

## సంక్షిప్త వార్తలు

◆ దళితబంధు లబ్ధిదారుల ఎంపిక

కొల్చారం(నర్సాపూర్‌): రాజకీయ పార్టీలకు అతీతంగా అందరి సహకారంతోనే దళితబంధు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడుతున్నట్లు ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలం పరిధిలోని తుక్కాపూర్, కోనాపూర్, పైతర, అంశాన్‌పల్లి, పోతంశెట్టిపల్లి గ్రామాల్లో గ్రామసభలో నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఓ మహిపాల్‌రెడ్డి, ఎంపీఓ లక్ష్మీనర్సింలు, పై గ్రామాల సర్పంచ్‌లు మాధవి, రమేశ్, సంతోష, నాగరాణి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

◆ పరిశుభ్రతపై అవగాహన

టేక్మాల్(మెదక్‌): మండలంలోని మల్కాపూర్‌ గ్రామంలో సర్పంచ్‌ హస్నిబాయి పాండ్యానాయక్‌ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ప్రజాప్రతినిధులు విధులను ఊడ్చారు. ఇందులో కార్యదర్శి అనిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ షార్ట్‌ సర్క్యూట్‌తో నివాస గృహం దహనం

వెల్దుర్తి(తూప్రాన్‌): ఏదులపల్లి గ్రామానికి చెందిన బొట్టి బుజ్జమ్మ నివాస పూరి గుడిసె షార్ట్‌ సర్క్యూట్‌తో దహనం అయింది. ప్రమాదంలో బియ్యం, వంట సామగ్రి, దుస్తులు, రూ.30 వేలు నగదు కాలి బూడిదయ్యాయని బాధితులు తెలిపారు. గిర్దావర్‌ జయభారత్‌రెడ్డి ప్రమాద స్థలాన్ని సందర్శించి పంచనామా నిర్వహించారు.

◆ పైలేరియా వైద్య పరీక్షలు

నిజాంపేట(మెదక్‌): మండలంలోని ప్రైవేట్‌ పాఠశాలలో ప్రగతి ధర్మారం ఆస్పత్రికి చెందిన వైద్యాధికారులు 1వ, 2వ తరగతి విద్యార్థులకు పైలేరియా వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఈఓ నరిసింహచారి, హెల్త్‌ అసిస్టెంట్‌ వెంకటేశ్వర్, ల్యాబ్‌ టెక్నీషిన్‌ శ్రీకాంత్, ఎంఎల్‌హెచ్‌పీ సంధ్య, ఏఎన్‌ఎమ్‌లు బాలమణి, అనురాధ, తదితరులున్నారు.

◆ గజ్వాడ కాంప్లెక్స్‌ హెచ్‌ఎంగా ప్రేమ్‌ప్రసాద్‌రావు

రేగోడ్(మెదక్‌): మండలంలోని గజ్వాడ కాంప్లెక్స్‌ హెచ్‌ఎంగా ప్రేమ్‌ప్రసాద్‌రావు మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. వరంగల్‌ జిల్లా నుంచి ప్రమోషన్‌పై ఇక్కడికి వచ్చారు. కార్యక్రమంలో నరసింహారెడ్డి, విఠల్, ఉదయ్‌ కుమార్, హబీబ్, స్వరూప రాణి, అమృత పాల్గొన్నారు.

◆ మైనంపల్లిని కలిసిన చిన్నశంకరంపేట బీఆర్‌ఎస్‌ నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్‌): బీఆర్‌ఎస్‌కు రాజీనామ చేసి కాంగ్రెస్‌లో కలిసేందుకు సిద్ధమైన మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును మండల బీఆర్‌ఎస్‌ నాయకులు కలిశారు. మంగళవారం దూలపల్లిలోని మైనంపల్లి నివాసంలో ఆయయను కలిసి మెదక్‌ నియోజవర్గంలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. మైనంపల్లి హన్మంతరావును కలిసిన వారిలో సర్పంచ్‌ రాజిరెడ్డి, నరేందర్, మాజీ సర్పంచ్‌లు రంగారావు, సుధాకర్, బీఆర్‌ఎస్‌ మండల ఉపాధ్యక్షుడు రమేశ్‌గౌడ్, మెదక్‌ పట్టణ నాయకులు జీవన్‌రావు, పాపన్నపేట మండల నాయకుడు ప్రశాంత్‌రెడ్డి ఉన్నారు.

◆ బాధ్యతల స్వీకరణ

టేక్మాల్(మెదక్‌): ఎంపీఓ రియాజొద్దీన్‌కు కలెక్టర్‌ అదనపు బాధ్యతలు అప్పగించగా, మంగళవారం ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టారు. ఇందులో బీఆర్‌ఎస్‌ మండలాధ్యక్షుడు వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

◆ సమ్మె నోటీసు అందజేత

టేక్మాల్(మెదక్‌): తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ ఈ– పంచాయతీ కంప్యూటర్‌ ఆపరేటర్లు మంగళవారం ఎంపీపీ స్వప్న, ఎంపీడీఓ రియాజొద్దీన్‌లకు సమ్మె నోటీసును అందించారు. అనంతరం సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు శ్వేతారెడ్డి, టేక్మాల్‌ సర్పంచ్‌ సుప్రజాకు సమ్మె నోటీసులకు అందించి తమ డిమాండ్‌లను వివరించారు. ఆపరేటర్ల యూనియన్‌ పిలుపుమేరకు సమ్మె చేస్తున్నట్లు ఆపరేటర్లు సంతోష్, మహిపాల్‌రెడ్డి అన్నారు.

◆ రక్తదాన శిబిరం

రామాయంపేట(మెదక్‌): రెడ్‌క్రాస్‌ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సేవా సప్తాహంలో భాగంగా ఈశిబిరం ఏర్పాటు చేసినట్లు రెడ్‌క్రాస్‌ సొసైటీ జిల్లా చైర్మన్‌ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌ డాక్టర్‌ లింబాద్రి శిబిరాన్ని ప్రారబించారు. డాక్టర్లు హరిప్రియ, మణికంఠ, రవికుమార్, సంస్థ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, కార్యదర్శి సుభాశ్‌ చంద్రబోస్, కోశాధికారి శ్రీనివాసశర్మ, మేనేజ్‌మెంట్‌ సభ్యులు దామోదర్‌రావు, కైలాసం, సతీశ్‌రావు పాల్గొన్నారు.

◆ ఉద్యోగ భద్రత కల్పించండి

కౌడిపల్లి(నర్సాపూర్‌): గ్రామ పంచాయతీలలో పని చేసే ఈ–పంచాయతీ కంప్యూటర్‌ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మంగళవారం ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ కలీముల్లకు కంప్యూటర్‌ ఆపరేటర్లు వెంకటేశం, సంతోష్‌ తదితరులు వినతిపత్రం అందచేశారు.

◆ ఆర్టీసీ సేవలు వినియోగించుకోవాలి

శివ్వంపేట(నర్సాపూర్‌): గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా వసతి కల్పించేందుకు ఆర్టీసీ సేవలు వినియోగించుకోవాలని పీఏసీఎస్‌ చైర్మన్‌ చింతల వెంకట్‌రామిరెడ్డి అన్నారు. మంగళవారం దంతన్‌పల్లిలో ఆర్టీసీ బస్సుని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నాగేశ్వర్‌రావ్, ఎంపీటీసీ ఇందిరా, సర్పంచ్‌ దుర్గేశ్, బీఆర్‌ఎస్‌ నాయకులు ఉన్నారు.

◆ సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

రేగోడ్(మెదక్‌): మండల పరిషత్‌ కార్యాలయంలో ఎంపీపీ సరోజన అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ప్రజాప్రతినిధులు, కొంతమంది అధికారులు లేక సభ వెలవెలబోయింది. మూడు నెలలుగా జరిగిన అభివృద్ధి వివరాలను అధికారులు సభ్యులకు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సహకరించాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సీతారావమ్మ, వైస్‌ ఎంపీపీ వినీల, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు నాగిరెడ్డి, కో ఆప్షన్‌ సభ్యుడు చోటుమియా, ఎంపీటీసీ నర్సింలు, సర్పంచ్‌ రవీందర్, ఏఈ రవికుమార్, ఏపీఓ జగన్మోహన్‌సింగ్‌ పాల్గొన్నారు.

◆ ఉపాధ్యాయులు సమయపాలన పాటించండి

అల్లాదుర్గం(మెదక్‌): మండలంలోని ముస్లాపూర్‌ జెడ్పీ హెచ్‌ఎస్లాపూర్‌ తండా, మాణిక్యరాజ్‌ తండా, పాఠశాలలను ఎంఈఓ బుచ్చయ్య నాయక్‌ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సీఆర్‌పీ కిషన్‌ పాల్గొన్నారు.

◆ సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు అందజేత



నర్సాపూర్‌: సీఎం రిలీఫ్‌ ఫండ్‌ పథకానికి సీఎం కేసీఆర్‌ నిరంతరం నిధులు విడుదల చేస్తూ పేదలకు అండగా ఉంటున్నారని రాష్ట్ర మహిళా కమిషన్‌ చైర్‌పర్సన్‌ సునీతారెడ్డి అన్నారు. ఆమె మంగళవారం పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులు అందచేశారు. ఆమె వెంట బీఆర్‌ఎస్‌ నాయకులు నయీమొద్దీన్, శ్రీనివాస్‌గౌడ్, సత్యంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, భిక్షపతిగౌడ్, వెంకటేశ్, మనోహర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, షేక్‌ హుస్సేన్, మహ్మద్, జీవన్‌రెడ్డి, యాదాగౌడ్, శ్రీకాంత్‌ తదితరులు ఉన్నారు. నర్సాపూర్‌ మున్సిపాలిటీలోని శ్రీరాంనగర్‌ కాలనీలో గణపతికి సునీతారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట(మెదక్‌): మండలానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులను ఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, బీఆర్‌ఎస్‌ మండలాధ్యక్షుడు మురళి, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, సర్పంచ్‌ సరిత, నాయకులు తదితరులున్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్‌): నిరుపేదల పాలిట సీఎంఆర్‌ఎఫ్‌ పథకం వరంగా మారిందని చిట్కుల్‌ గ్రామ సర్పంచ్‌ గోపాల్‌రెడ్డి, సొసైటీ వైస్‌ చైర్మన్‌ రాంచంద్రారెడ్డి అన్నారు. వారు మండలంలోని బద్రియా తండాకు చెందిన ఎం.పాండ్యనాయక్‌ సంబంధించిన రూ. లక్ష ఏడు వేల సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కును అందజేశారు.

◆ రుణమాఫీ చెక్కుల అందజేత

చేగుంట(తూప్రాన్‌): మండలంలోని సహకార సంఘాల్లో రైతులకు సంబంధించిన రుణమాఫీ చెక్కులను ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అందించారు. చేగుంట డీసీసీబీ బ్యాంకులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ.. చేగుంట, రెడ్డిపల్లి, ఇబ్రహీంపూర్‌ గ్రామాల సహకార సంఘాల్లోని రైతులకు సుమారు రూ.5కోట్ల రుణమాఫీ జరిగినట్లు ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల చైర్మన్‌లు కొండల్‌రెడ్డి, పరమేశ్, డీసీసీబీ బ్యాంకు సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.